
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ వేంకటేశ్వర మంగళాశాసనమ్

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ వేంకటేశ్వర మంగళాశాసనమ్ - భావార్థముతో -

01. శ్రియః కాంతాయ కళ్యాణనిధయే నిధయేర్థినామ్।
శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్॥. 2సార్లు.

లక్ష్మీదేవికి పెనిమిటియు, సమస్త శుభములకు గనివంటి వాడును, పేదలపాలిటి పెన్నిధియునై శ్రీ వేంకటాచలమున నివసించు శ్రీనివాసునకు మంగళ మగుగాక.

02. లక్ష్మీ సవిభ్ర మాలోక సుభ్రూ విభ్రమ చక్షు షే'
చక్షుషే సర్వలోకానాం వేంకటేశాయ మంగళమ్॥

లక్ష్మీదేవిని విలాసముతో చూచు సుందరములగు బొమలు గల నేత్రములు గల వాడును, ఎల్ల లోకములకు కన్నైనవాడు నగు శ్రీ వేంకటేశ్వరునకు మంగళ మగుగాక.

03. శ్రీవేంకటాద్రి శృంగాగ్ర మంగళా భరణాంఘ్రయే।
మంగళాంనాం నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్॥

శ్రీ వేంకటపర్వత శిఖరాగ్రములకు మంగళకరములగు ఆభరణములుగా వెలయు పాదములు గలవాడును, సమస్త మంగళములకు నివాస స్థానమైన వాడునగు శ్రీనివాసునకు మంగళమగుగాక.

04. సర్వావయ(వ) సౌందర్య సంపదా సర్వచేతసామ్।
సదా సమ్మోహనాయాస్తు వేంకటేశాయ మంగళమ్॥

Kiron Type Institute

తన అన్ని అవయవముల సౌందర్యముచే సమస్త జనులను సమ్మోహింపజేయు శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళమగుగాక.

05. నిత్యాయ నిరవద్యాయ సత్యానంద చిదాత్మనే।
సర్వాంతరాత్మనే శ్రీమద్వేంకటేశాయ మంగళమ్॥

నాశములేనివాడును, దోషములేనివాడును, సచ్చిదానంద స్వరూపుడును, సమస్త మునకు అంతరాత్మయు నైన శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళమగుగాక.

06. స్వతస్సర్వవిదే సర్వ శక్తయే సర్వ శేషిణే।
సులభాయ సుశీలాయ వేంకటేశాయ మంగళమ్॥

స్వాభావికముగా అన్నియు నెరిగినవాడును, సర్వసమర్థుడును, సర్వప్రధానుడును, సులభుడును, సుశీలుడును నగు శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళమగుగాక.

07. పరస్మై బ్రహ్మణే పూర్ణకామాయ పరమాత్మనే।
ప్రయుంజే పరతత్త్వాయ వేంకటేశాయ మంగళమ్॥

పరబ్రహ్మ స్వరూపుడును, పూర్ణకాముడును, పరమాత్మ స్వరూపుడును, పరతత్వ మూర్తియునగు శ్రీ వేంకటేశ్వరునకు మంగళము కీర్తించు చున్నాను.

08. అకాల తత్త్వ మశ్రాంత మాత్మనా మనుపశ్యతామ్।
అతృప్త్య మృతరూపాయ వేంకటేశాయ మంగళమ్॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

కాలతత్వమును గమనింపక ఎల్లప్పుడును తన దివ్య సుందరమూర్తిని దర్శించు వారికి తనివిదీరని అమృతము వంటి వాడగు శ్రీ వేంకటేశ్వరునకు మంగళ మగుగాక.

09. ప్రాయఃస్వ చరణౌ పుంసాం శరణ్యత్వేన పాణినా।
కృపయా దిశతే శ్రీమద్వేంకటేశాయ మంగళమ్॥

మానవుల కందరకును పరమ శరణ్యమని తన పాదయుగళమును వరద హస్తముతో నిర్దేశించి చూపు శ్రీవేంకటేశ్వర స్వామికి మంగళ మగుగాక.

10. దయామృత తరంగిణ్యా స్తరంగై రివ శీతలైః।
అపాంగై స్సించతే విశ్వం వేంకటేశాయ మంగళమ్॥

దయ యను అమృతనది అలలవలె - చల్లనైన చూపులచే ఈ సమస్త ప్రపంచమును చల్లపరచు శ్రీవేంకటేశ్వర స్వామికి మంగళ మగుగాక.

11. స్రగ్భూషాంబర హేతీనాం సుషమావహ మూర్తయే।
సర్వార్తి శమనాయాస్తు వేంకటేశాయ మంగళమ్॥

తాను ధరించిన పూమాలలు, సొమ్ములు, పీతాంబరము, ఆయుధములు వీని కన్నిటికిని పరమ శోభను కల్గజేయు దివ్య మంగళ విగ్రహము గలవాడును, సమస్త పీడా పరిహారకుడును నగు శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళ మగుగాక.

12. శ్రీ వైకుంఠ విరక్తాయ స్వామి పుష్కరిణీ తటే।
రమయా రమమాణాయ వేంకటేశాయ మంగళమ్॥. 2సార్లు.

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీవైకుంఠముపై రక్తిలేక స్వామి పుష్కరిణి గట్టున లక్ష్మీదేవితో విలాసముగా క్రీడించు శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళ మగుగాక.

13. శ్రీమత్సుందరజామాతృముని మానస వాసినే।
సర్వలోక నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్॥

శ్రీ రమ్యజామాతృముని (మణవాళ మహాముని) యొక్క మనసునను, సమస్త లోకములందును నివసించు శ్రీనివాసునకు మంగళమగుగాక.

14. మంగళా శాసనపరై ర్మదాచార్య పురోగమైః।
సర్వైశ్చపూర్వై రాచార్యైః సత్కృతాయాస్తు మంగళమ్॥

మంగళాశాసనము చేయు మా ఆచార్యులు మొదలగు పూర్వా చార్యులందరును పూజించిన శ్రీనివాసునకు మంగళ మగుగాక.

// శ్రీ పద్మావతీ సమేత శ్రీ శ్రీనివాస పరం బ్రహ్మణే నమః //

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

– ఇతి శ్రీ వేంకటేశ్వర మంగళాశాశనమ్ సంపూర్ణమ్ –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్